www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక : 33 బుధవారం 04 - 06 - 2025 ఎడిటర్ : పి. జయరాం పేజీలు : 8 వెల : 4

## దోమకాటు ప్రమాదకరం




3

ఉగ్రసంస్థలతో లింకులు ముగ్గురు

## ప్రభుత్వ ఉద్యోగులపై వేటు



- జమ్ముకశ్మీర్‌లో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులను తొలగించిన ప్రభుత్వం
- ఉగ్రసంస్థలతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై చర్యలు

తొలిఅడుగు, న్యూఢిల్లీ : జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులతో సంబంధాలున్న ప్రభుత్వ ఉద్యోగులపై యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిద్దీన్ వంటి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నట్లు తేలిన ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులను సర్వీసు నుంచి తొలగిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2లో..



## నష్టం కాదు.. ఫలితం చూడాలి

తొలిఅడుగు, పూణే : ఆపరేషన్ సిందూర్‌లో జరిగిన నష్టం కంటే.. ఎంత మేరకు లక్ష్యాన్ని సాధించామనేదే ముఖ్యమని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. మంగళవారం పూణేలోని సావిత్రి బాయ్ పులే యూనివర్సిటీలో భవిష్యత్తులో యుద్ధాలు, యుద్ధం అనే అంశంపై ఆయన కీలక ప్రసంగం చేశారు. భారత్‌పై మరిన్ని ఉగ్రదాడులు జరగకుండా ఉండే క్రమంలో పాకిస్థాన్‌లోకి చొచ్చుకుని వెళ్లి మరీ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. పహల్గాం ఉగ్రదాడిని ఆయన అత్యంత క్రూరమైన చర్యగా అభివర్ణించారు. ఈ చర్యను అధునిక ప్రపంచం ఏ మాత్రం ఒప్పుకోదని ఆయన పేర్కొన్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడుతున్న పాకిస్థాన్‌పై భారత్‌లోని 2లో..

ఈ నెల 5న స్పెషల్ ప్రణాళికలతో

## అయోధ్యకు రావద్దు



తొలిఅడుగు, డెస్క్ : ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిర నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఇప్పుడు ఆలయంలో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుంది. 2024 జనవరి 22న గర్భ గుడిలో బాల రామయ్య విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఇప్పుడు రెండవ ప్రాణ ప్రతిష్ఠ వేడుక ఈ రోజు నుంచి ప్రారంభమైంది, ఇది జూన్ 5న రామ్ దర్బార్ లోని విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠతో పూర్తవుతుంది. గంగా దసరా కూడా జూన్ 5న జరుపుకోనున్నారు. అయితే రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ ఆలయంలో జరుగుతుంది. ఈ సమయంలో భక్తులు రామ దర్బార్ ను దర్శనం చేసుకోలేరు. రామ దర్బార్ ను చూసేందుకు ప్రణాళిక వేసుకుంటున్న భక్తులు ఈ నెల 5న భక్తులు అయోధ్యకు రావద్దని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర 2లో..



- రెండ్రోజుల వ్యవధిలో 14 కోడెల దుర్మరణం!
- అధికారుల నిర్లక్ష్యంపై భక్తుల ఆగ్రహం
- దేశంలో ఎక్కడా లేని విధంగా వేములవాడ రాజన్న ఆలయంలో శివుని వాహనం నందిని దేవుడిలా కొలుస్తూ మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ.. రాజన్న ఆలయ అధికారుల నిర్లక్ష్యంతో శివుని వాహనమైన కోడె మృత్యుఘోషతో విలవిలలాడుతున్నాయి.

రాజన్న ఆలయంలో

## కోడెల మృత్యువాత

తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : కోడె మొక్కు చెల్లిస్తే..కోర్కెలు తిరుతాయాని భక్తుల నమ్మకం.. స్వామి దర్శనాని కంటే ముందు కోడె లను చెల్లించడం ఆనవాయితీగా వస్తుంది. ఎంతో మంది భక్తులు ఇక్కడ స్వామి వారికి కోడెలను మొక్కుగా చెల్లిస్తారు. కోడె మొక్కులతో కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా , కోడెల సంరక్షణ విషయం లో అధికారులు పట్టించుకోవడం లేదు. రాజన్న సన్నిధిలోనే శివుడి వాహనం కోడెలకు కష్టమొచ్చింది.. కోడెల మరణాలకు భాద్యులేవరు..? అధికారుల తీరుపై భక్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా వేములవాడ రాజన్న ఆలయంలో శివుని వాహనం నందిని దేవుడిలా కొలుస్తూ మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ..రాజన్న ఆలయ అధికారుల నిర్లక్ష్యంతో శివుని వాహనమైన కోడె మృత్యుఘోషతో విలవిలలాడుతున్నాయి. రాజన్నకు భక్తులు సమర్పించిన కోడేలు తిప్పాపూర్‌లోని గోశాలకు తరలిస్తుండగా ప్రస్తుతం అవి పరిమితికి మించి ఉండడం, పర్యవేక్షణ లోపం వాటికి శాపంగా మారింది. శుక్రవారం గోశాలలో 8 కోడెలు మృతిచెందగా గుట్టుచప్పుడు కాకుండా సిబ్బంది పూడ్చి పెట్టారు. చేశారు.అయితే 24 గంటలు గడవక ముందే 2లో..



అప్పుల బాధతో పొలంలోనే

## రైతు ఆత్మహత్య

తొలిఅడుగు, హైదరాబాద్ : ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని శంభుగూడకు చెందిన సెడ్‌మకి పూలాజిరాం (45) అనే రైతు అప్పుల బాధతో సోమవారం అర్ధరాత్రి పొలంలోనే ఆత్మహత్య 2లో..

## మహిళా నిరసనకారుల అరెస్టుకు కొత్త టీం




2లో..

## ప్లాస్టిక్ రహిత రాష్ట్రం కోసం కృషి చేయాలి

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణను ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని, పర్యావరణానికి నష్టం కలిగించొద్దని కోరారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) రూపొందించిన 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం' థీమ్ పోస్టర్‌ను మంత్రి సురేఖ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పర్యావరణం, వన్యప్రాణులు, మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడమే లక్ష్యంగా పోస్టర్లు రూపొందించారని తెలిపారు.



## తెలంగాణలో అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

తొలిఅడుగు, హైదరాబాద్ : భూముల రిజిస్ట్రేషన్‌లో ఇప్పటివరకూ ఒక లెక్క.. ఇప్పటి నుంచి ఒక లెక్క అంటోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. గతంలో ఉన్న ధరణి స్థానంలో నేటి భూ భారతి చట్టం తీసుకొచ్చింది కాంగ్రెస్ సర్కార్. ఇప్పటికే 4 మండలాల్లో భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ నిర్వహించారు. నేటి నుంచి ఈ నెల 20 వరకు ప్రజల దగ్గరకే రెవెన్యూ వ్యవస్థ కదిలి వెళుతుంది. ప్రతి గ్రామంలో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారు అధికారులు. ఆగస్టు 15 నాటికి ఆ సమస్యలను ఉచితంగానే పరిష్కరిస్తారు. దీని కోసం రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే నిర్వహిస్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్ ప్రారంభమయింది. అయితే దీనిపై సర్వత్రా విమర్శలు




2లో..

# రాజన్న అలయంలో కోడెల మృత్యువాత

మొదటిపేజీ తరువాయి

అదే గోశాలలో 5 కోడెలు మృతి చెందాయి.నిత్యం పదుల సంఖ్యలో స్వామివారి గోశాలలోని కోడెలు మృత్యువాత పడుతుండగా ఆలయ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా పూడ్చి పెడుతున్నారు.దక్షణ కాశిగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయంలో కోడె మొక్కు అత్యంత పవిత్రమైనదిగా భక్తులు భావిస్తుంటారు. ఏటా స్వామివారికి ఈ కోడె మొక్కుపై రూ. 22 కోట్లకు పైగా ఆదాయం సమకూరుతుంది. అయితే భక్తులు సమర్పించిన నిజ కోడెలను రైతులకు అందజేసే విధానం ఉండగా పలు అవకతవకలకు పాల్పడంతో గత ఆరుమాసాలుగా పంపిణీని ఆలయ అధికారులు నిలిపివేశారు. ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించి వ్యక్తిగతంగా వాటిని సంరక్షిస్తానని అఫిడవిట్ తీసుకొని అప్పగించే విధానం ఉండగా పెద్ద మొత్తంలో ఒకరికి అప్పగించగా వివాదానికి దారితీసింది. అయితే ప్రస్తుతం స్వామివారికి భక్తుల సమర్పిస్తున్న నిజ కోడేలను తిప్పాపూర్ గోశాలలో నిలువ ఉంచుతున్నారు. దాని పరిధిలో సుమారు 600 వరకే ఉండే వసతి సౌకర్యాలు ఉండగా ప్రస్తుతం రాజన్న గోశాలలో 1250 పైగా కోడెలు రావడంతో సరియైన వసతి సౌకర్యం లేక మృత్యువాత పడుతున్నట్లుగా భక్తులు ఆరోపిస్తున్నారు. వందల కోట్ల ఆదాయం ఉన్న కోడెల సంరక్షణలో రాజన్న ఆలయ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# అప్పుల బాధతో పొలంలోనే రైతు ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

చేసుకున్నాడు. ఆయనకు గ్రామ శివారులో రెండెకరాల వ్యవసాయ భూమి ఉంది. గత కొన్నేళ్లుగా పత్తి వేయగా.. సరైన దిగుబడులు రావడంలేదు. దీంతో పాటు కొంత కాలంగా అనారోగ్యం కూడా వెంటాడుతోంది. కుటుంబం గడవడం రోజురోజుకూ భారంగా మారడంతో.. గ్రామంలోని తెలిసిన వ్యక్తుల వద్ద రూ. 4లక్షల వరకు అప్పు చేశాడు. అప్పులు తీర్చాలని ఒత్తిళ్లు రావడంతో తీవ్ర మనోవేదనకు గురయి పొలంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.



# మహిళా నిరసనకారుల అరెస్టుకు కొత్త టీం



తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో తరచూ జరిగే ధర్నాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాల్లో మహిళా ఆందోళనకారులను అదుపులోకి తీసుకోవడం పోలీసులకు సవాలుగా మారుతోంది. ఈ నేపథ్యంలో, మహిళా నిరసనకారులను సమర్థవంతంగా అరెస్టు చేసేందుకు ప్రత్యేకంగా 35 మంది మహిళా కానిస్టేబుళ్లతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. నగరంలో ప్రతిరోజూ జరిగే అనేక నిరసన కార్యక్రమాల్లో మహిళా ఆందోళనకారులను నియంత్రించడం కష్టతరంగా మారుతోందని పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు, కొత్తగా నియమితులైన 35 మంది మహిళా కానిస్టేబుళ్లతో హైదరాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందానికి 'స్విఫ్ట్ విమెన్ యాక్షన్ టీం' అని అధికారికంగా పేరు పెట్టారు. ఈ మహిళా కానిస్టేబుళ్లకు ఆత్మరక్షణ పద్ధతులు, క్రావ్ మగాతో పాటు, మొండిగా ప్రవర్తించే మహిళా ఆందోళనకారులను చాకచక్యంగా వేరుచేసి, తరలించే విధానాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు కమిషనర్ తెలిపారు.

# ఈ నెల 5న స్పెషల్ ప్రణాళికలతో అయోధ్యకు రావద్దు

మొదటిపేజీ తరువాయి

ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే వాతావరణం దృష్ట్యా రామ దర్బార్ ప్రతిష్ట సమయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం లేదని ఈ కార్యక్రమం కోసం ఎవరినీ ఆహ్వానించలేదని చెప్పారు. ఆయన సోషల్ మీడియా ద్వారా భక్తులను కోరారు.

– ముఖ్య అతిథిగా సీఎం యోగి ఆదిత్యనాథ్ హాజరు

అయితే.. భక్తులు యధావిధిగా బాల రామయ్యను దర్శనం చేసుకోవచ్చని ఆయన అన్నారు. అంతేకాని ప్రత్యేక ప్రణాళికతో మాత్రం భక్తులు అయోధ్యకు రావద్దని అభ్యర్థించారు. రామమందిరం మొదటి అంతస్తులో రామ దర్బార్‌తో పాటు.. ఆలయ ప్రాంగణంలో మిగిలిన 6 దేవాలయాలను కూడా ప్రతిష్ఠించనున్నారు. ఇవి గణేశుడు, శివుడు, భగవతి, హనుమంతుడు, సూర్యుడు, అన్నపూర్ణ దేవి సహా శ్రీ విష్ణువు అవతారంలోని మిగిలిన విగ్రహాలను ప్రతిష్టించనున్నారు. వీటికి సంబంధించిన ఆచారాలు ఈరోజు (జూన్ 3వ తేదీ మంగళవారం) నుంచి ప్రారంభమయ్యాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు.



## జూరాలకు
# కొనసాగుతున్న వరద



తొలిఅడుగు, హైదరాబాద్ :గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు వరద నిలకడగా కొనసాగుతోంది. ఎగువన ఆల్మటి జలాశయంలో 54.49 టీఎంసీల నీటి నిల్వ ఉండగా, ఆ దిగువన ఉన్న నారాయణపూర్ జలాశయంలో 27.82 టీఎంసీల నీరు ఉంది. జూరాలలో 317.920 మీటర్లలో 4.747 టీఎంసీల నీరు ఉండగా ప్రాజెక్టులో 17 వేల క్యూసెక్కుల వరద వస్తోంది, జూరాల నుంచి 17,885 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అక్కడి అధికారులు తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టులోకి 6,685 క్యూసెక్కుల నీరు చేరుతోంది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడగులకు గాను, 833.20 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం 53 టీఎంసీల నీరుంది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 3,982 క్యూసెక్కుల ఆవుట్ ఫ్లో కొనసాగుతోందని డ్యాం అధికారులు పేర్కొన్నారు.

# ఉగ్రసంస్థలతో లింకులు ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులపై వేటు

మొదటిపేజీ తరువాయి

జాతీయ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. తొలగించిన వారిలో పోలీస్ కానిస్టేబుల్ మాలిక్ ఇష్ఫాక్ నసీర్, పాఠశాల ఉపాధ్యాయుడు అజాజ్ అహ్మద్, ప్రభుత్వ వైద్య కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వసీ ం అహ్మద్ ఖాన్ ఉన్నారు. ఈ ముగ్గురూ ఉగ్రవాద సంస్థలకు సరుకులు చేరవేయడం, ఆయుధాల అక్రమ రవాణాకు పాల్పడటం, భద్రతా దళాలకు వ్యతిరేకంగా ఉగ్రవాదుల కార్యకలాపాలకు సహకరించడం వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వ ఉద్యోగుల్లో ఉగ్రవా దుల సానుభూతిపరులను గుర్తించి, వారిని ఏరివేసే ప్రక్రియ కొనసాగు తోందని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు లెఫ్టినెంట్ గవర్నర్ కార్యవర్గం సుమారు 75 మంది ప్రభుత్వ ఉద్యోగులకు ఉగ్రవాదులతో సంబంధాలున్నట్లు గుర్తించి వారిని విధుల నుంచి తొలగించింది. క్షేత్రస్థాయిలో ఉగ్రవాదులకు సహకరిస్తున్న వారిని గుర్తించేందుకు నిరంతర నిఘా కొనసాగుతోంది. 2007లో పోలీస్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరిన మాలిక్ ఇష్ఫాక్ నసీర్, పాకిస్థాన్‌లో శిక్షణ పొందిన లష్కరే ఉగ్రవాది అయిన తన సోదరుడు మాలిక్ ఆసిఫ్‌కు చేదోడువాదోడుగా ఉన్నట్లు తేలింది. 2018లో జరిగిన ఒక ఎన్‌కౌం టర్‌లో ఆసిఫ్ మృతి చెందాడు. అయినప్పటికీ ఇష్ఫాక్ తన ఉగ్ర కార్యకలాపా లను కొనసాగించాడు. ఉగ్రవాదులకు ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాద క ద్రవ్యాలను చేరవేయాల్సిన ప్రదేశాలను గుర్తించి, వాటి జీపీఎస్ కోఆర్డినేట్ల ను పాకిస్థాన్‌లోని ఉగ్ర హ్యాండ్లర్లకు పంపేవాడని ఆరోపణలున్నాయి. అక్కడకు చేరిన ఆయుధాలను గుర్తించి, వాటిని జమ్మూకశ్మీర్‌లోని ఉగ్రవాదులకు

# నష్టం కాదు.. ఫలితం చూడాలి

మొదటిపేజీ తరువాయి



ప్రజల్లో మరింత అసహనం వ్యక్తమయ్యే అవకాశాలున్నాయన్నారు. ఈ పహల్గాం దాడిలో ఉగ్రవాదులు మతం అడిగి మరి.. వారి కుటుంబ సభ్యుల ముందే కాల్పులు జరిపారని గుర్తు చేశారు. దేశంలో జరిగిన ఉగ్రవాదుల చర్యల కారణంగా.. భారత్‌లో దాదాపు 20 వేల మందికిపైగా మరణించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఇటీవల సింగపూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ఈ దాడిలో భారత్ ఆరు యుద్ధ విమానాలను కోల్పోయిందంటూ చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. యుద్ధ విమానాలు కోల్పోయిన మాట వాస్తవం కానీ ఎన్ని అనే సంఖ్యను మాత్రం ఆయన స్పష్టం చేయలేదన్న సంగతి తెలిసిందే. మరో వైపు ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌ను దెబ్బ తీశామంటూ కేంద్రం స్పష్టమైన ప్రకటన చేసింది. కానీ ఈ ఆపరేషన్‌లో యుద్ధ విమానాలను కోల్పోయిన విషయాన్ని ఎందుకు చెప్పలేదంటూ కేంద్రాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు.. భారత్ యుద్ధ విమానాలను కోల్పోయిన సంగతి సింగపూర్ వెళ్లిన అనిల్ చౌహాన్ చెప్పడం ఎంత వరకు సబబు అని కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ నిలదీసింది.

# తెలంగాణలో అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

మొదటిపేజీ తరువాయి

వ్యక్తమయ్యాయి. ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకుని నేతలు..భూములు ఆక్రమించుకున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. మరోవైపు భూతగాదాలు కూడా పెరిగిపోయాయని.. వాటికి సంబంధించిన వివాదాలు గుట్టుగుట్టలుగా పెండింగ్‌లో పడ్డాయంటూ విమర్శలు వచ్చాయి. అలాగే ధరణి పోర్టల్ నిర్వాహణను ప్రైవేటు సంస్థకు ఇవ్వటం వల్ల.. ప్రజలకు సంబంధించిన సమాచారానికి గోప్యత లేకుండా పోయిందని.. దీని వల్ల చాలా అక్రమాలకు ధరణి పోర్టల్ కారణమైందంటూ ఆరోణపలు వెల్లువెత్తాయి. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాన అజెండాగా మారింది ధరణి పోర్టల్. అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామంటూ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అన్నట్టుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ నిర్వాహణను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్‌కి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ధరణి పోర్టల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. ఇక ధరణి పోర్టల్?కి భూభారతి పోర్టల్?కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నామన్నారు. జూన్ 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే గ్రామాలకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. 18 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి భూభారతిని తీసుకువచ్చామన్న పొంగులేటి వచ్చే ఎన్నికల్లో భూభారతి చట్ట తమ ప్రభుత్వానికి రెఫరెండమని స్పష్టం చేశారు.

– 20 వరకు సదస్సులు..


భూభారతి అమలులో భాగంగా ఈ నెల 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోంది ప్రభుత్వం. తహసీల్దార్‌తో కూడిన బృందం గ్రామాల్లోకి వెళ్లి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, పరిష్కరిస్తుంది. పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిన మండలాల్లో 55 వేల దరఖాస్తులు వస్తే.. అందులో 60శాతానికి పైగా పరిష్కరించామని చెప్తోంది ప్రభుత్వం. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్లతోపాటు సర్వే మ్యాపును జతపరుస్తోంది. రెండు, మూడు నెలల్ల 6వేల మంది సర్వేయర్లను నియమించి.. రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామంటోంది.

## ఎటీఎంలో చోరీకి యత్నించిన వ్యక్తి అరెస్టు




తొలిఅడుగు బొల్లారం : ఏటీఎంలో చోరీకి యత్నించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు బొల్లారం పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ... 2.3.06.2025న రాత్రి బొల్లారం గ్రామంలోని బీరప్ప బస్తీ లోని హెచ్ డీ ఎఫ్ సీ ఏటీఎం లో చోరీకి మాలీ గణేష్ అనే వ్యక్తి ప్రయత్నించాడని తెలిపారు. కాగా కేసు నమోదు చేసుకొని చేదించే ప్రయత్నం లో భాగంగా సీసీ కెమెరాల ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. నిందితుడు మాలీ గణేష్ కుటుంబ మహారాష్ట్ర నుండి వలస వచ్చి బీరప్ప బస్తి బొల్లారం నివాసముంటున్నట్లు తెలిపారు. నిందితుడు విలాసాలకు అలవాటు పడి గతం లో బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో దొంగతనం చేశాడన్నారు. అదే విధంగా 03.06.2025న రాత్రి అందాజ 03:00 గంటల సమయంలో బీరప్ప బస్తి లోని హెచ్ డీఎఫ్సీ ఏటీఎం ను గడ్డపారా, స్క్రూ డ్రైవరు సహాయంతో ధ్వంసం చేయగా, అలారం రావడం తో అక్కడినుండి వెళ్లిపోయాడని వెంటనే స్పందించిన బొల్లారం పోలీస్ వారు స్పెషల్ టీం ఏర్పాటు చేసి నిందితుణ్ణి పట్టుకొని అతన్ని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

## ప్రమాదవశాత్తు మరణించిన జన సైనికుల కుటుంబాలకు భీమా చెక్కులను అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్




తొలిఅడుగు కూకట్ పల్లి : ప్రమాదవశాత్తు వివిధ కారణాలతో మరణించిన జనసేన కార్యకర్తల కుడుంబాలకు మంగళవారం బీమా చెక్కులను అందజేశారు. జనసైనికులను అండగా ఎప్పటికీ జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. అందులో భాగంగానే భీమా చెక్కులను అందజేసినట్లు తెలిపారు. హైదరాబాద్ - కూకట్ పల్లి లోని జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణలో ప్రమాదవశాత్తు మరణించిన నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంకు చెందిన కేతావత్ హరి సింగ్ , మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్ నియోజకవర్గానికి చెందిన బొప్పల జమున, నల్గొండ జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గకు చెందిన కుర్ర సైదులు జన సైనికుల కుటుంబాలకు జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ , ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ,ఆర్కే సాగర్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి 5 లక్షల చొప్పున బీమా చెక్కులనును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ శంకర్ గౌడ్ మాట్లాడుతూ ... ప్రమాదవశాత్తు మరణించిన జన సైనికుల కుటుంబాలకు ఆసరా ఉండాలన్న ఆలోచనతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకువచ్చిన ఈ బీమా సౌకర్యం ఎంతోమంది జనసేనకుల కుటుంబాలకు భరోసాను కల్పిస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ విభాగం కావ్య మండపాక, యడమ రాజేష్ ,కొల్లా శంకర్ , సరి కొప్పుల నాగేశ్వరరావు, సాంబశివుడు , మహబూబ్ , శ్రీను ఇతర నియోజకవర్గ నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## దోమకాటు ప్రమాదకరం




కొండాపూర్, తొలిఅడుగు : దోమ కాటు నేటి రానున్న వర్షాకాలం రోజులలో చాలా ప్రమాదకరమని ప్రతి ఒక్కరూ గుర్తించాలని, దోమ కాటుకి గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. మంగళవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీలో వన్ డే- వన్ వార్డు ఏంటోమాలజీ కార్యక్రమాన్ని కొండాపూర్ డివిజన్ వార్డు కార్యాలయం నుండి స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమలో భాగంగా అంజయ్య నగర్ కాలనీ వీధుల్లో స్థానిక నాయకులు, అధికారులు, సిబ్బందితో కలసి దోమలు నివారణ, వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, ఆవశ్యకత వంటి విషయాలపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా అంజయ్య నగర్ కాలనీ లో పలు వీధులలో ఉన్న చెత్తను సిబ్బందితో తొలగించడం జరిగింది. ప్రతి ఇల్లు తిరుగుతూ అశుభ్రతగా ఉన్న ఇండ్లలో ఉన్న వారికీ వారి పరిసరాల పై అవగాహనా కల్పిస్తూ, శుభ్రతను పాటించాలని, దోమలు నివారణ కోసం చెయ్యాలసిన చర్యలు గురించి కార్పొరేటర్ హమీద్ పటేల్ వివరించారు. దోమల నివారణ కోసం ముందుగా దోమల పెరుగుదలకు సహాయపడే ఇండ్ల పరిసరాలలో నిలిచిన నీటిని తొలగించాలని కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు. దోమలు నివారణ కోసం కీటక వికర్షకాలు వాడాలని చేతులకు, కాళ్లకు పొడవాటి రక్షణ దుస్తులు ధరించాలన్నారు. ముఖ్యంగా దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. దోమలు నిలిచిన నీటిలో గుడ్లు పెడతాయి, కాబట్టి ఆ నీటిని తొలగించాలన్నారు. సిట్రోనెల్లా, లావెండర్ తులసి వంటి దోమల నివారణ మొక్కలను ఇంటి చుట్టూ స్థలం ఉంటే నాటుకోవటం కుండీలలో ఆ మొక్కలను పెంచుకోవటం చెయ్యాలని ప్రజలకు కార్పొరేటర్ హమీద్ పటేల్ సూచించారు. నీటి కుండీలు, టబ్బులు, టైర్లలో ఇతర కంటైనర్లలో ఉన్న నీటిని ఖాళీ చెయ్యాలని అన్నారు.

ఇండ్ల గార్డెన్ పాండ్‌లలో దోమల లార్వాలను తినే చిన్న చిన్న చేపలను పెంచాలని అన్నారు. ఇండ్లలోని నీళ్ల తొట్టెలు, బక్కెట్లలో ఉన్న నీటిని మూతతో కప్పి ఉంచాలని సూచించారు. ఈ వన్ డే- వన్ వార్డు ఏంటోమాలజీ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా ఏంటోమాలజీ ఏఈ తనూజ, ఇంచార్జి అబ్దుల్ సత్తార్, సూపెర్వైజర్ లత, మహేందర్, శానిటేషన్ సూపెర్వైజర్ కిరణ్ కుమార్ రెడ్డి, యస్ఎఫ్ఏ రమేష్, హెల్త్ డిపార్ట్మెంట్ విజయ్, సీనియర్ నాయకులు నరసింహసాగర్, రూప రెడ్డి, రఫియా బేగం, జుబెర్, స్వామి సాగర్, ప్రవీణ్ గుప్తా, ఆంజనేయులు సాగర్, సాయి బాబా సాగర్, తిరుపతయ్య, కృష్ణ, ఆంజనేయులు, సీతా రామ్, రవి, చెన్నయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు సరఫరా..

శంషాబాద్ రూరల్, తొలిఅడుగు : : నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు సరఫరా చేస్తున్న ఓ ముఠా సభ్యులను శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులు ఆరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన మంగళవారం జరిగింది. శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్ వివరాలను మీడియాకు వివరించారు. నల్లకొండ జిల్లాకు చెందిన గోపాల్‌రెడ్డి అనే వ్యక్తి డిగ్రీ పూర్తి చేసిన్నట్లు సర్టిఫికెటు కావాలని 2021 ఆగస్టు నెలలో బీఎన్‌రెడ్డి నగర్ హస్తినాపురం గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తిని కలువగా.. రూ.80వేలు తీసుకొని కేరళ రాష్ట్రానికి చెందిన మరో వ్యక్తి సహకారంతో తమిళనాడు రాష్ట్రంలోని మధురై కామరాజ్ యూనివర్సిటీలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ 2015నుంచి 2018వరకు పూర్తి చేసినట్లుగా నకిలీ సర్టిఫికెట్ అందించాడు. నకిలీ సర్టిఫికెట్ ద్వారా యూఎస్‌ఏలోని వెబ్‌స్టార్ యూనివర్సిటీలో అడ్మిషన్ వచ్చింది. దీంతో 28-09-2023 తేదీన యూఎస్‌ఏకు వెళ్లి అక్కడ 15 నెలల పాటు చదువుకొని తిరిగి ఇండియాకు వచ్చాడు. తిరిగి చదువుకోవడం కోసం యూఎస్‌ఏకు వెళ్లగా అక్కడి ఎయిర్‌పోర్టు అధికారులు వెనక్కి పంపించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న అతడిపై అనుమానం వచ్చిన ఆర్‌జీఐఏ ఇమిగ్రేషన్ అధికారులు అతడి సర్టిఫికెట్లు పరిశీలించగా.. నకిలీవిగా గుర్తించారు. దీంతో నిందితుడిని శంషాబాద్ ఆర్‌జీఐఏ అవుట్‌పోస్టు పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు హస్తినాపురం గ్రామానికి చెందిన అశోక్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ శ్రీధనలక్ష్మీ ఓవర్సిస్ ప్రైవేటు లిమిటెడ్(స్టడీ అబ్రాడ్ కన్సల్టెన్సీ) నడిపిస్తున్న వ్యక్తి కేరళకు చెందిన మరో వ్యక్తితో కలిసి నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి సర్టిఫికెట్ లక్ష రూపాయలకు అమ్ముతున్నట్లు గుర్తించారు. కేరళకు చెందని వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన్నట్లు వివరించారు. నిందితుల నుంచి రూ.10లక్షల నగదుతో పాటు సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, నకిలీ స్టాంపులు, బ్యాంకు ఖాతాలు మధురై యూనివర్సిటీకి చెందిన 13, ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన నలుగురు వ్యక్తులకు పేర్లు ఉన్న నకిలీ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## శేరిలింగంపల్లి జర్నలిస్టుల గృహ వసతి కోసం కేటాయించిన స్థలం కబ్జాకు యత్నించిన ప్రైవేట్ వ్యక్తులు...

తొలిఅడుగు శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గం జర్నలిస్టుల గృహ వసతి కోసం చందానగర్ లో కేటాయించిన స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసేందుకు యత్నించారు. అక్రమంగా స్థలంలోకి చొరబడి కంచెను తొలగించి కడీలను ధ్వంసం చేశారు. విద్యుత్ శాఖ అధి కారులు అనుమతి లేకుండా స్తంభాలను ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళ్తే శేరిలింగంపల్లిలో పనిచేస్తున్న జర్నలిస్టుల కోసం ప్రభుత్వం రెండేళ్ల క్రితం చందానగర్ సర్వేనెంబర్ 174లో ఎకరం స్థలం కేటాయించింది. అందులో రెండు పడకల ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటూ సదరు స్థలాన్ని జీహెచ్‌ఎంసీకి అప్పగించింది. రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయగా, సదరు స్థలాన్ని జీహెచ్‌ఎంసీ స్వాధీనం చేసుకుంది. స్థలం చుట్టూ కడీలతో కంచెను ఏర్పాటు చేశారు. అయితే ఖాళీగా ఉన్న స్థలంపై కన్నేసిన కొందరు ప్రైవేటు వ్యక్తులు సోమవారం స్థలంలోకి అక్రమంగా చొరబడ్డారు. 50 మంది బౌన్సర్లను రంగంలోకి దింపి స్థల%శీ% చుట్టూ ఉన్న కంచెను తొలగించి కడీలను ధ్వంసం చేశారు. విద్యుత్ శాఖ అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా 33కేవీ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న పలువురు జర్నలిస్టులు కబ్జా చేస్తున్న దృశ్యాలను చిత్రీకరిస్తుండగా అడుకున్న ప్రైవేటు వ్యక్తులు ఫోన్ లాక్కొని చంపేస్తామంటూ బెదిరింపులకు దిగారు. దీంతో అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు పోలీసులను ఆశ్రయించారు.

**న్యాయం చేయాలి**

జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలంటూ మంగళవారం జర్నలిస్టు సంఘాల నాయకులు సలీం పాషా, కొండా విజయ్ కుమార్, మాధవ రెడ్డి, ప్రసాద్,శేఖర్ సాగర్, విట్టల్ రెడ్డి, రమేష్ సాగర్, శ్రీనివాస్ తో పాటు పలువురు జర్నలిస్టులు ఎమ్మెల్యే గాంధీ, చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్ రెడ్డిలను కలిసి వినతి పత్రం అందజేశారు. కంచెను తొలగించి ఆక్రమణకు యత్నించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన జర్నలిస్టులకు రెండు పడకల ఇళ్లు నిర్మించాలని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సానూకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ జర్నలిస్టుల గృహవసతి కోసం కేటాయించిన స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించే ప్రయత్నం సరికాదాని, ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్థలాన్ని పరిరక్షిస్తామన్నారు.

**పోలీసులకు ఫిర్యాదు**

జర్నలిస్టుల కోసం కేటాయించిన స్థలంలోకి అక్రమంగా చొరబడి అక్రమణ కు యత్నించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాల్సిందిగా చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్ రె డ్డి మంగళవారం చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలం చుట్టూ వేసిన కంచెను తొలగించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సదరు స్థలాన్ని పరిరక్షించేందుకు చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదన చేయనట్టు చెప్పారు. నిధులు మంజూరు అయిన వెంటనే ప్రహరీ నిర్మిస్తామన్నారు.

**స్తంభాల తొలగింపు**

విద్యుత్ శాఖ అధికారుల అనుమతి లేకుండా చందానగర్ సర్వేనెంబర్ 174 లో అక్రమంగా వేసిన విద్యుత్ స్తంభాలను మంగళవారం తొలగించారు.



- కంచెను తొలగించి, అక్రమంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు
- స్థలం పరిరక్షించాలంటూ ఎమ్మెల్యే, ఉపకమిషనర్ ను కలిసి విజ్ఞప్తి చేసిన జర్నలిస్టులు


విద్యుత్ శాఖ ట్రాన్స్మిషన్ విభాగం ఏడిఈ, వేమన కాలనీ విద్యుత్ ఉపకేంద్రం ఏఈ లు సదరు స్థలాన్ని పరిశీలించారు. తమ అనుమతి లేకుండా స్తంభాలు వేశారని, కాంట్రాక్టర్ ను పిలిపించి స్తంభాలను తొలగించారు. అనుమతి లేకుండా స్తంభాలు వేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**కేసు నమోదు....**

స్థలంలోకి చొరబడి ఆక్రమణ కు యత్నించిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు చందానగర్ ఇన్స్పెక్టర్ విజయ్ స్పష్టం చేశారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలకు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ చేయూత..

తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 03 : మనసున్న ప్రజా నాయకుడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా ఏడాది కిందట అమ్మను నిన్న తండ్రిని కోల్పోయిన అనాధ చిన్నారులకు రాష్ట్ర ఈరోజు ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందజేశారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలోని పల్లె పహాడ్ గ్రామానికి చెందిన గూడూరి రమేష్, పద్మ లు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుమారులు పవన్, వరుణ్ లు అనాధలు అయ్యారు. వారి కుటుంబానికి ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ వారికి సహాయముగా 53 వేల రూపాయలతో పాటు



నిత్యవసర సరుకులను ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డిల చేతుల మీదుగా చిన్నారులకు అందజేశారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులు ప్రారంభం



తొలిఅడుగు, ధర్మారం, జూన్ 3 : ధర్మారం మండలంలోని మొదటగా చామనపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సు ను డిప్యూటీ తాసిల్దార్ ఉదయ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వరలక్ష్మి గార్ల ఆధ్వర్యంలో నిర్వహించగా భూ సమస్యల రైతుల నుండి వచ్చిన దరఖాస్తులు 46 వచ్చినవి ఈ కార్యక్రమంలో గ్రామ (వీపీవో) కానిస్టేబుల్ సతీష్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు



## గురుకుల కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలి

**– దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల శంకర్**

తొలి అడుగు, చిన్నకోడూరు, జూన్ 03 : దళిత విద్యార్థులను అవమానపరిచి తన అగ్రకుల స్వభావాన్ని చాటిన గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణిని తక్షణమే సస్పెండ్ చేయాలని. దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల.శంకర్ డిమాండ్ చేశారు. అయన మాట్లాడుతూ విద్యార్థులను కులం పేరుతో అవమానపర్చడమే కాకుండా బానిసల కంటే హీనంగా అవమానపర్చడం తగదన్నారు. తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు లేరనే సాకుతో 12 గురుకుల కళాశాలలను మూసి వేయడాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. లేని పక్షాన జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## కాలువలు తీసి మా భూములను సాగుకు అనుగుణంగా చేయండి.

**– యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్.**

**– జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభు.**



తొలి అడుగు, చిన్నకోడూరు, జూన్ 03 : రంగనాయక సాగర్ నుండి (సి వాటర్) భూమిలో నుండి ఊరుతున్న నీరు పెద్ద కోడూరు చెరువు నుండి చిన్నకోడూర్ బ్రాహ్మణుల చెరువు నుండి అమ్మకుంట్ల నుండి ఇబ్రహీం నగర్ చెరువు వరకు మత్తడి నీరు పోయే కాలువలు పూడ్చివేతకు గురై దాదాపు 500 ఎకరాలకు సాగు లేకుండా నిర్మాణశంగా ఉండి అందులో తుంగములచి నిరుపయోగంగా ఉండడంతో గ్రామస్తులు చాలా కాలం నుండి ఏం చేయలేకపోయారు. గత కాలంలో రంగనాయక సాగర్ లేనందున ఈ భూమంతా సాగుకు యోగ్యంగా ఉండేది. ఇప్పుడు రంగనాయక సాగర్ వాటర్ రావడం చేత నీరు కింది నుండి ఊరుతూ భూమిని నిరుపయోగంగా చేసింది. కావున గ్రామస్తులు అందరూ కలిసి అట్టి పూడ్చివేతకు గురైన కాలువలను తిరిగి పునరుద్ధరణ చేయించాలని దీనికి సరైన నక్ష బాటలో గాని రైతుల నుంచి తగు భూమిని ఎంతవరకు అవసరం ఉన్నంత వరకు సేకరించి కాలువ చర్యలను చేయాలని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈ ఈ గోపాలకృష్ణ గారిని కలవడంతో వెంటనే స్పందించి డి ఈ ఈ రాజమల్లు, ఎ ఇ ఇ శిరీష , రాజేష్ వచ్చి కాలువను పరిశీలించారు. ఇట్టి విషయాన్ని పై అధికరణ వరకు తీసుకెళ్తానని హామీ ఇస్తూ వర్షాకాలం వచ్చే ముందే కంప్లీట్ చేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్.



జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభు,కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రైతులు ముకుందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోలి సమాజం కోసం దేశవ్యాప్తంగా కృషి చేస్తున్న బాబన్నా కు బీజేపీ యువ నేత ప్రశాంత్ ముదిరాజ్ ఘనాభినందనలు..



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 03 : జైపూర్ లో జరిగిన అఖిల భారత కోలి సమాజ్ సమావేశాన్ని విజయవంతంగా పూర్తి చేసి తిరిగి వచ్చిన బీజేపీ షాద్ నగర్ ఇంచార్జ్, అఖిల భారత కోలి సమాజ్ సభ్యుడు అందే బాబన్నా ని ఘనంగా స్వాగతించిన బీజేపీ యువ నాయకులు, బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్. ఈ సందర్భంగా కోలి సామాజిక సమైక్యత కోసం బాబన్నా కృషిని ప్రశంసించిన ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ "కోలి సామాజిక వర్గ అభివృద్ధి కోసం జాతీయ స్థాయిలో పోరాటం చేస్తున్న బాబన్నా మా గర్వకారణం. ఆయన నాయకత్వం తరాల కోలివారికి దిక్సూచి అవుతుంది అని తెలిపారు.

## అపరభగిరదుడు స్వరాష్ట్ర సాధకుడు మాజీ మంత్రి హరీష్ రావు


**– శతాధికంగా ఆరోగ్యాంగా ఉండాలని హరీష్ రావుకు పాలాభిషేకం చేసిన అభిమానులు**

**– జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు**

తొలి అడుగు, చిన్నకోడూరు, జూన్ 03 : తెలంగాణ స్వరాష్ట్రకులు తెలంగాణ కరువు నివారణ కర్త నీటి ప్రాజెక్టుల ప్రధాత హరీష్ రావు గారు అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. 53వ పుట్టినరోజు సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం చౌరస్తాలో హరీష్ అన్న అభిమానులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ హరీష్ రావు గారు సిద్దిపేట ప్రాంతానికి ఎమ్మెల్యేగా ఉండడము ఇక్కడి ప్రజల అదృష్టమని తెలంగాణలో సిద్దిపేటలో అగ్రగామిగా నిలిపి యావత్ భారతదేశం సిద్దిపేట ను చూసే విధంగా తీర్చిదిద్దారని సిద్దిపేట ప్రాంతం విద్యలో అభివృద్ధిలో ఆగ్రగామిగా ఉందని నిరంతరం ప్రజల కోసం పరితపించేవాడు హరీష్ రావు గారు అని ఆయన వెయ్యి వసంతాలు ఆయురారోగ్యాలతో ఉండాలని పాలాభిషేకం చేయడం జరిగిందని అదేవిధంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచడం జరిగిందని అన్నారు ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ పానుగంటి రమేష్ చెరుకు పెద్దలు ఇట్టబోయిన బాల పోశయ్య ఇట్టబోయిన చిన్న పోశయ్య సుంచు రమేష్ బోష్య ప్రభాకర్ ఇట్ట పోయిన శేఖర్ కోరబోయిన శరత్ బాబు జంగిటి ఆనందం రెడ్డబోయిన నగేష్ రెడ్డబోయిన స్వామి పూసల మహేష్ ఎయ్య రాజయ్య జంగిటి శ్రీశైలం కోరబోయిన రవి రాగిరి సాయికుమార్ జంగిటి శివ ముదిరాజ్ సంఘం సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో ఘనంగా మాజీమంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన వేడుకలు

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 03 : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను షాద్ నగర్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సూచన మేరకు బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సర్కార్ దవాఖానా ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర వెల కట్టలేనిది, పదేండ్ల కేసీఆర్ పాలనలో హరీష్ రావు తనదైన శైలిలో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అయ్యారని, భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఎన్నో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి రైతుల పాలిట దేవుడయ్యారని కొనియాడారు. ఆయన వ్యవహార శైలి, పనితీరు మేడి తరం నాయకులకు ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, నాయకులు లక్ష్మణ్ నాయక్, వీరేశం గుప్తా, వెంకట్రాం రెడ్డి, బచ్చలి నరసింహా, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, చీపిరి రవి యాదవ్, హరికృష్ణ గౌడ్, గౌస్ జానీ, నందిగామ శ్రీనివాస్, జంగయ్య, రాహూఫ్, రమేష్ యాదవ్, భువనేశ్వర్ రెడ్డి, గుండు అశోక్, కంది రాఘవేందర్ గౌడ్, శివ ఎస్పీ, అద్నాన్, శరత్, సుశాంత్, మంగ శ్రీశైలం, సందీప్ సింగ్, పిట్టల మల్లేష్, నవీన్, అభిలాష్, రాజశేఖర్, భాస్కర్, కావలి రాకేష్, సంజు నాయక్, చౌలపల్లి శ్రీకాంత్, తేజ, పవన్, సాయి తేజ, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..



– సర్కార్ దవాఖాన ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బీఆర్ఎస్ శ్రేణులు

# సంపాదకీయం

మేఘా పై నిషేధమా?

పేరుకు తగ్గట్టుగానే మేఘా అమెరికా గడ్డమీద ఘర్జించింది. ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని, అందుకు సహాయపడుతున్న అమెరికా విద్యాలయాల పరిశోధనలను ప్రశ్నించింది. కేవలం మాటలతోనే కాదు, రూపంతో కూడా పాలస్తీనాకు సంఘీభావంగా నిలిచింది. పాలస్తీనా అంతటా కమ్ముకున్న కారుమబ్బులను చీలుస్తూ మేఘా ఎం. వేమూరి మాటలు తూటాల్లా తాకాల్సిన వారికి తాకాయి. ఇప్పుడు ఆ ధిక్కార స్వరం ప్రపంచమంతటా ప్రతి ధ్వనిస్తోంది. ఆమె స్వరాన్ని ఆందులోని నిజాన్ని కోట్లాది నెటిజన్లు వింటూ, తమ మిత్రులకు చేరవేస్తున్నారు. పాలస్తీనాలో కోల్పోతున్న పసిపిల్లల ప్రాణాలు చూసినప్పుడు మానవతవాదులు ఎంతగా ఘోషించారో, మేఘా గొంతు విన్నప్పుడు అంతగా పులకించారు. పాలస్తీనా కోసం తన వ్యక్తిగత భవిష్యత్తును ఫణంగా పెట్టిన నవ యవ్వన విజ్ఞాన వేత్త, వీరవనిత మేఘా ఎం. వేమూరి. ఆమె మూలాలు మన తెలుగు గడ్డపై వున్నందుకు గర్విద్దాం, ఆమె ధైర్యానికి జేజేలు పలుకుదాం. 'మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని మా జీవితంలో ముందుకు సాగడానికి సిద్ధమవుతుంటే, గాజా లో విశ్వవిద్యాలయాలు లేకుండా పోయాయి' అని అమెరికా, పాలస్తీనా విద్యావ్యవస్థల ద్వంద్వ స్వభావాన్ని ఒక్క వాఖ్యంలో మేఘా ప్రపంచానికి చాటారు. క్రమంగా కోల్పోతున్న ప్రపంచ ఆధిపత్యాన్ని తిరిగి పొందడానికి అమెరికా అధ్యక్షుడు బరితెగిస్తూ విపరీత చర్యలు ప్రకటిస్తుంటే, అదే గడ్డపై నిలిచి అమెరికా విద్యాలయాల పరిశోధనలు ఇజ్రాయిల్ హింసోన్మాదానికి ఎలా సహకరిస్తున్నాయో బద్ధలు కొట్టినట్లు మాట్లాడడం చిన్న విషయం కాదు. 56 ఇంచుల ఛాతి వుందని చెప్పుకునే అతిపెద్ద పాలకులే ట్రంపు నోటికి ఎదురు మాట్లాడలేక మౌనంగా తలదాచుకుంటుంటే మదించిన గజాన్ని అంకుశంలా నియంత్రించడానికి మేఘా ప్రయత్నించింది. ఇది యువతలో పెరుగుతున్న సామ్రాజ్యవాద వ్యతిరేకత కు ఒక ప్రతిరూపం. తాను మాట్లాడేది ఏమిటో, ఆ తర్వాత ఏమి జరుగుతుందో, తన భవిష్యత్ ఎలాంటి ప్రమాదంలో పడుతుందో స్పష్టంగా తెలిసి మాట్లాడడం వెనుక ఆమెలో, ఆమెలాంటి అనేక మంది యువతలో, విద్యాలయాల్లో మెదలుతున్న ఆలోచనలకు ప్రతిబింబం. ప్రపంచానికి ప్రాజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యం అంటూ నీతులు చెప్పే అమెరికా వాటిని ఎలా కాలరాస్తోందో మేఘా, ఆమె కుటుంబంపైన విధించిన నిషేధ చర్యలు మరోసారి బట్టబయలు చేశాయి. అమెరికాలో ప్రతిష్టాత్మకమైన మస్సాచ్ సెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి)లో మే 29న గ్రాడ్యుయేషన్ వేడుక సందర్భంగా జరిగింది. ఈ విద్యాలయంలో సీటు రావడం, డిగ్రీ పూర్తి చేయడం ప్రపంచంలో చాలా కొద్దిమందికి దొరికే అరుదైన అవకాశం. మన తెలుగు సంతతికి చెందిన మేఘా కంప్యూటర్ సైన్స్, న్యూరోసైన్స్, లింగ్విస్టిక్స్ కోర్సులో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె ఎంఐటిలో 2025 సంవత్సరానికి క్లాసు ప్రెసిడెంట్‌గా (మన యూనివర్సిటీల్లో ఛైర్మెన్ హోదా) వుంది. గ్రాడ్యుయేషన్ వేడుకల్లో క్లాసు ప్రెసిడెంట్‌గా మాట్లాడే అవకాశం ఆమెకు వచ్చింది. తన భావాలను వ్యక్తం చేయడానికి ఇది సరైన సందర్భంగా ఆమె భావించింది. ఇజ్రాయిల్ దురాక్రమణకు గురవుతున్న పాలస్తీనాకు మద్దతుగా సాంప్రదాయ ఎరుపురంగు కెఫియే కండువా ధరించి 'మనం డిగ్రీలు పూర్తి చేసి భవిష్యత్‌లోకి అడుగిడుతున్న ఈ సమయంలో, గాజాలో విద్యాలయాలే లేకుండా పోయాయని' అంది. 'పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడికి మన దేశమే (అమెరికా) కాదు, మన కళాశాల కూడా అలాంటి దాడిని ప్రోత్సహించడానికి సహాయపడుతుండడం సిగ్గుగా వుంది'. ఎంఐటిలో చేస్తున్న కీలక పరిశోధనలు ఇజ్రాయిల్ దళాలకు సహాయపడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ 'ఎంఐటి పరిశోధన సంబంధాలను కలిగివున్న ఏకైక విదేశీ సైన్యం ఇజ్రాయిల్' అని చెప్పింది. యువత మేధో విజ్ఞానం పాలస్తీనా వినాశానికి సహాయపడడాన్ని ఆమె ప్రశ్నించింది. 'పాలస్తీనాను భూమి నుండి తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని' ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని నిర్భీతిగా ప్రకటించింది. 'ఉద్ధేశపూర్వకంగా కార్యక్రమ సమయాన్ని, నియమాలను మేఘా ఉల్లఘించిందని' ఎంఐటి యాజమాన్యం ఆమెను, ఆమె తల్లిదండ్రులను క్యాంపస్ నుండి బహిష్కరించారు. ఆ వెంటనే మన దేశంలో లాగే అక్కడ కూడా మత, జాతి ఉన్మాద ముష్కరులు మేఘా, ఆమె కుటుంబం పైన సోషల్ మీడియాలో వికృత ట్రోలింగ్ చేశారు. మరోవైపు ప్రపంచంలోని అనేక దేశాల యువత, విద్యార్థులు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. మేఘా తెలివైన విద్యార్థిని. ప్రపంచ ప్రఖ్యాత ఎంఐటి విద్యార్థి నాయకురాలు. ఆమె తాత్కాలిక ఆవేశంతో మాట్లాడిన మాటలు కావు అవి. గత కొన్ని సంవత్సరాలుగా పాలస్తీనాలో జరుగుతున్న జాతి దురహంకారం గురించి తాను వింటున్న, చూస్తున్న ఘటనలకు మేధోవంతురాలి స్పందన అది. జార్జియాలోని అల్ఫారెట్టాలో పుట్టిపెరిగిన మేఘా ప్రాథమిక విద్య అక్కడే పూర్తి చేసింది. విద్యార్థి దశలోనే జోర్డాన్‌లోని హైస్కూల్ విద్యార్థుల కోసం న్యూరోసైన్స్ పాఠ్యాంశాల కరికులమ్ రూపొందించింది. 2021లో అమెరికాలో నేషనల్ మెరిట్ అవార్డు సాధించి ఎంఐటిలో స్థానం దక్కించుకుంది. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి క్లాసు ప్రెసిడెంట్‌గా ఎన్నికై చదువుతోపాటు సామాజికస్పృహలో ముందుంది. ప్రపంచాన్ని ముఖ్యంగా పాలస్తీనాలో జరుగుతున్న పరిణామాలను విజ్ఞతతో నిశితంగా పరిశీలించింది. భావాలను ధృఢపరుచుకుంది. సందర్భం వచ్చినప్పుడు స్పష్టంగా ప్రకటించింది. విద్యాలయాల్లో భిన్న దృక్పధాలు, ప్రశ్నించేతత్వం లేకుండా విజ్ఞానం వికసించదు. కళ్లెదురుగా జరుగుతున్న దుర్మార్గాలను, అన్యాయాలను, వాటి మూలాలను పరిశోధించడం, తమ అభిప్రాయాలను స్పష్టంగా ప్రకటించడం విద్యకు ఉండాల్సిన ప్రాథమిక లక్షణాలని మేఘా గుర్తించింది, ఆచరించింది. ఆ మాత్రపు ప్రశ్నను కూడా ప్రపంచంలోని అనేక దేశాధినేతలు, వారి అనుయాయులు సహించలేకపోవడం నేటి వ్యవస్థలో వున్న అతిపెద్ద బలహీనత. కొద్ది నెలల క్రితం అమెరికాలోని ప్రిన్‌టన్ యూనివర్సిటీలో పాలస్తీనాకు సంఘీభావంగా ప్రదర్శనలో పాల్గొన్న 110 మంది విద్యార్థులను అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో తమిళనాడుకు చెందిన అచింతన్ శివలింగన్ అనే అమ్మాయి హసన్ సయ్యద్ అనే అబ్బాయి కూడా ఉన్నారు. సామ్రాజ్యవాదం ఇంతగా నిర్బంధాలకు పాల్పడుతుందంటే దానికి ప్రతిఘటన పెరుగుతుందని స్పష్టమవుతుంది. మేఘాకు అండగా మన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, కేంద్ర ప్రభుత్వంలో తమకున్న పలుకుబడిని ఉపయోగించి ఆమెపై విధించిన నిషేధాన్ని తొలగించేందుకు తోడ్పడాలి. మహిళల హక్కుల గురించి మాట్లాడే పవన్ కల్యాణ్ ఈ ఘటనపై తక్షణం మాట్లాడుతారని ఆశిద్దాం. రాష్ట్రంలోని విద్యార్థులు, అభ్యుదయ, ప్రజాతంత్రవాదులు స్పందించి మేఘా ఎం వేమూరికి అండగా నిలుద్దాం.

# రెవిన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం



- కాంగ్రెస్ తీసుకువచ్చిన భూభారతి రెవెన్యూ చట్టం 2025 తో రైతులకు మేలు
- కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 03 : రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి రెవెన్యూ చట్టం 2025 తీసుకువచ్చిందని, ఇందులో భాగంగానే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతు భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి వివరించారు. కేశంపేట మండలం బోదునంపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మాజీ జెడ్పిటిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు పూర్తి చేసిన విరాసత్ ధ్రువపత్రాన్ని లబ్ధిదారునికి అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిందని ఈ సందర్భంగా ఆమె వివరించారు. చాలాకాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భూముల సమస్యలు ఉదాహరణకు పట్టాదారు పాసుపుస్తకం లో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణంలో తప్పుగా నమోదు కావడం లాంటి సమస్యలతో పాటు మరెన్నో పరిష్కరించేందుకు నూతన చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో భూమి సంబంధిత సమస్యల ఆర్జీలను తీసుకుని అధికారులు అక్కడే పరిశీలించి పరిష్కరిస్తారని వివరించారు. రెవిన్యూ సదస్సులను రైతులు భూ యజమానులు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ అజాం అలీ, ఆర్ఐ నివేదిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్, కేశంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరి యాదవ్, సురేష్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింలు, సుందరయ్య, పర్వతాలు, పాండు, నగేష్, లింగారెడ్డి, అఖిల్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డల్లాస్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన

- మహాత్మ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన కేటీఆర్
- హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- పాల్గొన మాజీ మంత్రులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు సీనియర్ నాయకులు





తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 03 : అమెరికాలోని డల్లాస్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ మరియు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలలో భాగంగా అమెరికా పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.అమెరికా లోని డల్లాస్ లో ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు కేటీఆర్ మరియు మాజీ మంత్రులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,సీనియర్ నాయకులు మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.అక్కడే ఉన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కుటుంబ సభ్యులు కేటీఆర్ ని ప్రత్యేకంగా కలిశారు.ఈ సందర్భంగా కేటీఆర్ ను ఎన్నారైలు ప్రత్యేకంగా సన్మానించారు..

# ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు...

- శివాలయంలో అన్నదాన కార్యక్రమం.



తొలి అడుగు, జమ్మికుంట, మే 03 : దేశం గర్వించదగ్గ నాయకుడు అప్పని హరీష్ రావు అని ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి విజయ తీరాలకు చేరిన ఉద్యమకారుడు,నిరంతరం ప్రజల కోసం పరితపించే మహా నాయకుడైన హరీష్ రావు పుట్టినరోజు వేడుకలు జమ్మికుంట పట్టణంలో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అనంతరం వారు మాట్లాడుతు మాజీ మంత్రి హరీష్ రావు లాంటి నాయకుడు దొరకడం తెలంగాణ గడ్డ చేసుకున్న అదృష్టమని సమేఖ్య పాలకులు ఎన్ని కుట్రలు చేసిన ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు అందించిన ఘనత ఆయనది అని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ వి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బొజ్యాతండ గ్రామపంచాయతీలో నిధుల కొరత



- గడిచిన మూడు రోజులు నీళ్లు రాక ఇబ్బంది పడ్డ రాజరావుపేట గ్రామ ప్రజలు.
- స్పందించని మండల అధికారులు, గ్రామపంచాయతీ సెక్రెటరీ

తొలిఅడుగు- జూన్ 03 : రాజారావుపేట గ్రామంలో గడిచిన మూడు రోజులు నీళ్లు రాక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. గ్రామపంచాయతీ సెక్రటరీ చేతులెత్తేయడంతో గ్రామంలో ఉన్న యువతే ముందుకొచ్చి ఇంటింటి చందాలు వేసుకొని స్థానిక మెకానిక్ ద్వారా మోటర్ పైపులు తీసి మోటార్ రిపేర్ చేపించి మళ్లీ మోటార్ బిగించి నీటి సమస్యకి ఒక జవాబు ఇచ్చారు. వాటర్ ట్యాంక్ కూడా మొక్కుబడిగా క్లీన్ చేస్తున్నారు అదికూడా ఆరు నెలలకి ఒకసారి.అలానే గ్రామాల్లో కూడా పారిశుధ్య కార్యక్రమాలు లోపించాయని,వీధుల్లోకి గ్రామపంచాయతీ ట్రాక్టర్ రాక ఎక్కడకక్కడ చెత్త పేరుకుపోయి చాలా ఇబ్బందికరంగా ఉంది.ట్రాక్టర్ ఎందుకు రావట్లేదని ప్రశ్నిస్తే డీజిల్ కొరతని పంచాయతీ సభ్యులు చెప్పటం హాస్యస్పదం. వచ్చేది వానకాలం కాబట్టి ఇటువంటి పరిస్థితులు నెలకొన్న సందర్భంలో గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు అనేక ఇబ్బందులు పడి రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారు. నిధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారి పట్ల తగు చర్యలు తీసుకోవాలని, పంచాయతీలో పనులన్నీ సవినియంగా జరిగేలా చూడాలని గ్రామపంచాయతీ ప్రజలు,అధికారుల్ని వేడుకుంటున్నారు.

# రెవెన్యూ వ్యవస్థ సమూల ప్రక్షాళన.. ప్రజల వద్దకే భూ పరిపాలన - జిల్లా సోషల్ మీడియా చైర్మన్ నవీన్ రాథోడ్



తొలిఅడుగు, జూన్ 03 : తెలంగాణ ప్రజా ప్రభుత్వం నేటి నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న సందర్భంగా గౌరవ వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ గారి ఆదేశాల మేరకు ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల పరిధిలోని నల్లబండబోడు రెవెన్యూ పంచాయతీ నల్లబండ బోడు గ్రామం నందు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించిన టీపిసిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా చైర్మన్ నవీన్ రాథోడ్. ఈ సందర్భంగా నల్లబండ బోడు గ్రామ ప్రజలతో జిల్లా సోషల్ మీడియా చైర్మన్ నవీన్ రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో నిర్వహిస్తున్న భూభారతి చట్టం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలోని ధరణి వ్యవస్థ ప్రజలకు శాపంగా మారిందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ధరణి వ్యవస్థను బంగాళాఖాతంలో వేస్తామని నాడు భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ గారు అన్నమాట ప్రకారం. నేడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు మరియు ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు మరియు రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రజలకు ఇబ్బందికరంగా మారిన ధరణి వ్యవస్థను రూపురేఖ లేకుండా చేసి,భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని. ఇక భూభారతి చట్టం రైతులకు చుట్టమని తెలియజేశారు.తిరిగి అసైన్డ్ భూములన్నిటిని విచారించి అర్హులైన హక్కుదారులందరికీ భూ పట్టాలు ఇచ్చి వారి భూమిలో కూర్చోబెట్టి, రైతు రాజ్యాన్ని చూస్తామని, ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరణ చేపడతామని. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా రెవెన్యూ శాఖ ఉంటుందని తెలియజేశారు.

# సిరిసేడు గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేసిన ఎంపిఓ



తొలిఅడుగు, ఇల్లంతకుంట, జూన్ 03 : ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంపై జవాజీ అనిల్ జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయగా ఇల్లందకుంట ఎంపీఓను విచారణ జరిపించి నివేదిక అందించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశించారు మంగళవారం సిరిసెడు గ్రామపంచాయతీలో గతంలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి అంకుష్, గ్రామ ప్రత్యేక అధికారిగా ఉన్న వెంకటేశ్వర్లు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని విచారణలో తేలినందున పంచాయితీ రికార్డ్స్ సీజ్ చేసి జిల్లా పంచాయతీ అధికారికి పూర్తి నివేదిక పంపిస్తామని జిల్లా పంచాయతీ అధికారి నివేదిక ఆధారంగా శాఖ పరమైన చర్యలు తీసుకుంటారని ఎంపీ ఓ రాజేశ్వరరావు అన్నారు.

# ప్రభుత్వ విద్యా రంగాన్ని ప్రజల భాగస్వామ్యంతో కాపాడానుకొందాం


- టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ నర్సింహులు.
- టీఎస్ యుటీఎఫ్ ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో బడిబాట కార్యక్రమాలు.




తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 03 : టీఎస్ యుటీఎఫ్ తెలంగాణ రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు ఫరూక్ నగర్ మండల పరిధిలోని మహల్ ఎలికట్ట,రంగం పల్లి,పీర్లగూడ, మరియు దొంతికుంట తాండ గ్రామాల్లో టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సిములు ఆధ్వర్యంలో బడి బాట (ప్రచార జాత) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు విద్యా రంగం పూర్వ ప్రాథమిక విద్య నుండి విశ్వవిద్యాలయం వరకు గుత్త పెట్టుబడి దారుల చేతుల్లోకి వెళ్లిందని, వారు విద్యను వ్యాపారం చేస్తూ అంగడి సరుకుగా మార్చేశారని ఆయన అన్నారు. ఫలితంగా విద్యలో అంతరాలు ఏర్పడ్డాయని, ఉన్న వాడికి ఉన్నతమైన చదువు లేనివాడికి ఉత్త చదువు అన్న చందంగా మారిందన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారిందని, ప్రైవేటు, కార్పొరేట్ విద్యను కొనలేక నేటి కాలానికి అవసరమైన విద్యకు నోచుకోలేక పోతున్నారన్నారు. ఇలాంటి సందర్భంలో ప్రజలు విద్యను ప్రభుత్వ రంగంలోనే నాణ్యమైన, సమానమైన ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విలువల విద్య బోధించ బడుతున్నదని, సమాజానికి ఉపయోగపడే పౌరులను తయారు చేస్తుందని, అందువల్ల ప్రభుత్వ విద్యా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రజలు ప్రభుత్వాలు కలిసి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వలిగి కృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు శివరాములు, కేశంపేట మండల ఉపాధ్యక్షులు వినిత్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పుష్ప, నాగమణి, గౌతమీ, శివరాములు పాల్గొన్నారు.

# కీ.శే. ఎలిమిళ్ళ పుల్లయ్య 86 (రిటైర్డ్ ఎంపీడీవో) గారి చూపు సజీవం

- నేత్రదానంతో ఇద్దరికి చూపు...
- అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు...
- నేత్రాలను సేకరించిన ఎల్ వీ పీ కరీంనగర్ గాజుల సతీష్ . కరీంనగర్ జిల్లా, జమ్మికుంట మండలం నివాసి అయిన ఎలిమిళ్ళ పుల్లయ్య




తొలిఅడుగు, ఇల్లంతకుంట, జూన్ 03 : (86)గారు 03-06-25.రోజు సాయంత్రం నాలుగు గంటలకు వృద్ధాప్య కారణాల వలన మృతిచెందడం జరిగింది. వారి కుమారుడైన ఎలిమిళ్ళ రాజేంద్ర ప్రసాద్ సమాచారం మేరకు సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, కరీంనగర్ గాజుల సతీష్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన , కుమారుడు కోడలు ఎలిమిళ్ళ రాజేంద్రప్రసాద్, వాణి, ఎలిమిళ్ళ. సంపత్ కుమార్ రవళి కూతుల్లు,అల్లుల్లు కొమురవెల్లి అనురాధ -రాజమౌళి తాడిశెట్టి శోభారాణి భర్త కీర్తిశేషులు రాములు గార్లకు. సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, , వంగల రమేష్ , చిదురాల శ్రీనివాస్, ముత్యాల జగదీశ్వర్ సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు ,, జిల్లా అధ్యక్షుడు నరహరి,,లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# దళితుడిపై దాడి చేసిన ఎస్సై భార్గవ్ పై చర్యలు తీసుకోవాలి

- టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 03 : సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ దళిత యువకుడిని అమానుషంగా చితకబాదిన ఘటనపై ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ తీవ్రంగా ఖండించారు.మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ%ౌ%. బాధితుడు మహేందర్‌ను భార్గవ్ కొట్టిన దృశ్యాలు స్పష్టంగా కనిపించే వీడియోను ఆయన మీడియాకు విడుదల చేశారు. ఎస్సైగా వ్యవహరిస్తున్న భార్గవ్ ఒక నియంతలా, సైకోలా ప్రవర్తించాడు. అతని చేతుల్లో దళిత యువకుడు నిర్భందితుడై బూతులు వినిపించుకుంటూ, కొట్టించుకుంటూ బాధపడుతున్నాడు. ఇలాంటి ప్రవర్తన పోలీస్ వ్యవస్థపై మచ్చ వేస్తుంది,అని విమర్శించారు.ఇప్పటికే అనేక సాక్ష్యాలతో ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. ఎస్సై భార్గవ్‌పై హత్యాయత్నం, అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి. అలాగే,ఈ దాడిలో పాల్గొన్న కానిస్టేబుళ్లు ఆకాష్ రెడ్డి, రవికుమార్‌లను వెంటనే సస్పెండ్ చేయాలి, అని డిమాండ్ చేశారు.పోలీసులపై గౌరవంతోనే ఇప్పటి వరకు దళితులు పెద్దఎత్తున ఉద్యమాల్లో పాల్గొనలేదని, అయితే ఇకపై మౌనం వీడాల్సి వస్తుందని స్పష్టంగా హెచ్చరించారు.

# మెగా డీఎస్సీ నిలుపుదలకు ఏపీ హైకోర్టు నిరాకరణ



తొలి అడుగు, జూన్ 03 : జూన్ 6 నుంచి ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ పరీక్షలు యథాతథంగా జరగనున్నాయి. మెగా డీఎస్సీ నిలుపుదల కోరుతూ వేసిన పిటిషన్లను ఏపీ హైకోర్టు తోసిపుచ్చింది. డీఎస్సీ పరీక్షలపై స్టే కోరుతూ వేసిన అనుబంధ పిటిషన్లనూ కొట్టేసింది. హాల్ టికెట్లు ఇచ్చామని, పరీక్షలకు ఏర్పాట్లు చేశామని ప్రభుత్వ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది.

# విలువలతో కూడిన విద్య అవసరం: సీఐ సురేష్



తొలి అడుగు, జూన్ 03 : మారిన నాగరికత నేపథ్యంలో విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని గ్రంథాలయంలో విద్యార్థులతో కాసేపు సిఐ సరదాగా గడిపారు. వేసవి శిక్షణ తరగతులలో భాగంగా విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ పోటీ పరీక్షలు నిర్వహించడంపై సురేష్ గ్రంథాలయం నిర్వహకురాలిని అభినందించారు. విద్యార్థులు చెడు పనులకు దూరంగా ఉంటూ బాగా చదువుకోవాలని సీఐ విద్యార్థులకు సూచించారు.

## పేకాట ఆడుతున్న నలుగురు అరెస్ట్



తొలిఅడుగు, ప్రకాశం, జూన్ 03 : ప్రకాశం జిల్లా కొమరోలు మండలం ఎడమకల్లు గ్రామ సమీపంలోని పొలాలలో పేకాట ఆడుతున్న నలుగురిని మంగళవారం ఎస్సై నాగరాజు అదుపులోకి తీసుకున్నారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుంచి రూ.4,200 నగదు ను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై నాగరాజు వెల్లడించారు. పేకాట ఆడటం చట్టరీత్యా నేరమని అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో జూదం, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే 9121102190 నంబర్ కు సమాచారం ఇవ్వాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## స్వామీజీ ఆశ్రమానికి నిప్పు పెట్టిన ఆగంతకులు



తొలిఅడుగు, నిజామాబాద్, జూన్ 03 : మోపాల్ మండలం సిర్పూర్ గ్రామ శివారులోని 602 సర్వే నెంబర్లు అవధూత నిర్మలానంద స్వామి ఏర్పాటు చేసుకున్న ఆశ్రమానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. సోమవారం అర్ధరాత్రి ఆగంతకులు నిప్పు పెట్టి తగలబెట్టడం పట్ల స్వామీజీ భక్తజనం ఆందోళనకు గురవుతున్నారు. సంబంధిత భూమిని కబ్జా కోసమే ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని స్వామీజీ భక్తులు మోపాల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## గృహములను క్రమబద్ధీకరణ చేయుటకు అవకాశం కల్పించిన సబ్ కలెక్టర్ తహసిల్దార్ చిరంజీవి



తొలి అడుగు, ప్రకాశం, జూన్ 03 : ప్రకాశం జిల్లా,మార్కాపురం పట్టణం లోని భగత్ సింగ్ కాలనీని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ మరియు %డ% తహసీల్దార్ చిరంజీవి సర్వేయర్ సంజీవయ్య పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టత్మాకంగా తీసుకొచ్చిన జి.ఓ.యం.యస్. నెం. 30 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వం భూమిని ఆక్రమించుకుని నిర్మించుకున్న గృహములను క్రమబద్ధికరణ చేయటకు అవకాశం కల్పించినది. సదరు అవకాశాన్ని ఉపయోగించుకొనుచూ 145 మంది అర్జీలు దాఖలు చేసుకున్నారు. వాటిని పరిశీలించి త్వరలో ఇంటి పట్టాలు ఇచ్చేలా నిర్ణయం తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. వారివెంట తెదేపా నాయకులు దారివేముల శరణ్ కుమార్, సాగర్ తదితరులు ఉన్నారు.

# ప్రెస్టేజ్ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స

**– రోగికి జీవం పోసిన ప్రెస్టేజ్ హాస్పిటల్ వైద్యులు**




తొలిఅడుగు, నిజామాబాద్, జూన్ 03 : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్టేజ్ ఆసుపత్రి వైద్యులు రోగికి జీవం ప్రసాదించారు. మంగళవారం ప్రెస్టేజ్ ఆసుపత్రిలో ప్రముఖ క్రిటికల్ కేర్ వైద్యురాలు డాక్టర్ ప్రతిమ రాజ్, నెఫ్రాలజీ వైద్యులు మోసిన్ లు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎడపల్లి మండలం కుర్నపల్లి గ్రామానికి చెందిన నవీన్ (35) శరీరంలోని ప్రధానమైన అవయవాలైన కిడ్నీ, లివరు, ఊపిరితిత్తులు, గుండె, నాడీ వ్యవస్థ పనిచేయకపోవడంతో ఆసుపత్రికి తీసుకువచ్చారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న మనిషి ఒకేసారి చావు బతుకుల మధ్యకు పోవడంతో కుటుంబసభ్యులు చివరి నిమిషంలో ప్రెస్టేజ్ ఆసుపత్రికి తీసుకొచ్చారన్నారు. ఆసుపత్రి వైద్యులు రోగి చికిత్స పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ చూపి సకాలంలో వైద్యం అందించి రోగి ప్రాణాలు కాపాడారు.. వైద్యులు అందించిన సేవల పట్ల రోగి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. లక్షల్లో ఒకరికి మాత్రమే నరాల బలహీనతకు సంబంధించిన గులియం బ్యారీ సిండ్రోమ్ అనే వ్యాధి సోకుతుందని నవీన్ అనే పేషెంట్ కు ఈ వ్యాధి సోకడం విచారకరమన్నారు. గుండె కిడ్నీ నరాల బలహీనత వంటి ప్రధానమైన అవయవాలతో బాధపడుతున్న నవీన్ కు మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. డయాలసిస్తో కిడ్నీ ఫంక్షనింగ్ చేయడంతో పాటు నరాల బలహీనత, హార్ట్ ,కిడ్నీ, లివర్ ఫంక్షన్ ను మెరుగుపరచామని పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో పూర్తి ఆరోగ్యంతో మంగళవారం సాయంత్రం డిశ్చార్జ్ చేశామని ప్రతిమ రాజ్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆసుపత్రి వైద్యులు వినోద్,డైరెక్టర్ కైఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.




# ఎనిమిది మంది ఘరానా దొంగల ముఠా అరెస్ట్.

తొలిఅడుగు, నిజామాబాద్, జూన్ 03 : హైదరాబాద్ తో సహా వివిధ ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 15 తులాల బంగారు సొత్తు, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిజాంబాద్ పోలీస్ కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిజామాబాద్ సిపి సాయి చైతన్య వివరాలను వెల్లడించారు. ఇటీవల ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని వరుస చోరీలకు పాల్పడుతున్న కేసులపై విచారణ చేపట్టారు. హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ అమీర్ అనే వ్యక్తి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పలువురిని పరిచయం చేసుకొని చోరీలకు పాల్పడుతున్నట్లు సిసి ఫుటేజీ ఆధారంగా మహమ్మద్ అమీర్ ను అదుపులోకి తీసుకొని విచారించగా వరుస చోరీల సంఘటనలు తెలుగులోకి వచ్చాయన్నారు. నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పక్కా ప్రణాళికతో 8 మంది దొంగల ముఠాను అదుపులోకి తీసుకొని విచారించగా మొత్తం 24 దొంగతనాల కేసులు నిజామాబాద్ లో చేసినట్లు విచారణలో అంగీకరించినట్లు తెలిపారు. చోరీకి పాల్పడగా వచ్చిన సొత్తును షేక్ వసీం కు ఇచ్చేవారని అయినా తనకు పరిచయం ఉన్న మల్కాపూర్ కు చెందిన మోహన్ కు అమ్మేవాడని, అలా వచ్చిన నగదును అందరూ కలిసి పంచుకునేవారని సిపి తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో మొహమ్మద్ అమీర్ తో పాటు నిజామాబాద్ జిల్లాకు చెందిన మహమ్మద్ అబ్దుల్, షేక్ వాసిం,, సయాద్ రియాజ్, జావిద్ ఖాన్, షేక్ సోహెల్, ఎండి ఆసిఫ్, మాలోత్ మోహన్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. మరో ముగ్గురు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని వెల్లడించారు. వీరిలో షేక్ సోహెల్ గతంలో ఏడు కేసులలో నిందితుడిగా ఉన్నాడని ఇతనిపై హత్య కేసు కూడా ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా మొహమ్మద్ అమీర్ 21 నిందితుడుగా ఉన్నట్లు తెలిపారు. నిజామాబాద్, నిర్మల్,కామారెడ్డి, హైదరాబాద్ ప్రాంతాలలో మొత్తం 39 కేసులు ఈ ముఠా పై నమోదైనట్లు సిపి పేర్కొన్నారు. నిందితుల నుండి 15 తులాల బంగారం గొలుసులు, షిఫ్ట్ డిజైర్ కార్, పల్సర్ బైక్, హొండా షైన్ బైక్, ఫ్యాషన్ ప్లస్ బైక్ లను స్వాధీన పరుచుకున్నట్లు సిపి తెలిపారు. దొంగల ముఠా ను చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్, ఆరవ టౌన్ ఎస్ఐ వెంకట్రావు, తదితర సిబ్బందిని సిపి అభినందిస్తూ క్యాష్ రివార్డులను బహుకరించారు.



- 15 తులాల బంగారు సొత్తు, వాహనాలు స్వాధీనం.
- పరారీలో ముగ్గురు నిందితులు






# తెలుసు కదా.. భలే మంచి డేటు పదా



తొలిఅడుగు, టిల్లు సిరీస్ లో రెండు సినిమాలు బ్లాక్ బస్టరయ్యాక సిద్దు జొన్నలగడ్డకు జాక్ ఇచ్చిన షాక్ మాములుది కాదు. కనీసం యావరేజ్ అయినా ఏదోలే అని సర్దుకోవచ్చు కానీ దారుణంగా డిజాస్టర్ కావడం ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోయారు. ఒక రకంగా చెప్పాలంటే కంటెంట్ బాలేకపోతే ఓపెనింగ్స్ తెచ్చే రేంజ్ కు సిద్దు ఇంకా చేరుకోలేదనే మెసేజ్ అయితే జాక్ ఇచ్చింది. ఇప్పుడు నెక్స్ట్ తెలుసు కదాతో రాబోతున్నాడు. అక్టోబర్ 17 విడుదల చేయబోతున్నట్టు టీమ్ అధికారికంగా ప్రకటించింది. నీరజ కోన దర్శకత్వంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ లవ్ ఎంటర్ టైనర్ కు తమన్ సంగీతం సమకూర్చాడు. ఇది భలే డేటు అనడానికి కారణాలున్నాయి. దసరా పండగ అయిపోయిన తర్వాత స్లాట్ తీసుకోవడం కొందరికి కరెక్ట్ అనిపించకపోవచ్చు కానీ ప్యాన్ ఇండియా మూవీస్ తో తక్కువ గ్యాప్ లో తలపడి కలెక్షన్లు దెబ్బ తీసుకోవడం కన్నా ఇదే మంచి నిర్ణయం. అక్టోబర్ మూడో వారం నాటికి వార్ 2, కూలి, మాస్ జాతర, ఓజి, అఖండ 2, కాంతార చాప్టర్ 1 తదితర సినిమాల థియేటర్ రన్ పూర్తయిపోయి ఉంటుంది. సో తెలుసు కదాకు టాలీవుడ్ వరకు సోలో ఛాన్స్ దక్కుతుంది. అదే తేదీకి రష్మిక మందన్న బాలీవుడ్ హారర్ మూవీ తమని అనౌన్స్ చేశారు కానీ ఖచ్చితంగా వస్తుందా అనేది ఇప్పుడే చెప్పలేం. ఒకే ఏడాదిలో రెండు సినిమాలు రిలీజ్ చేయడం ద్వారా సిద్ధూ జొన్నలగడ్డ స్పీడ్ పెంచినట్టే అనుకోవాలి. తెలుసు కదాలో హిట్ 3 భామ శ్రీనిధి శెట్టితో పాటు రాశి ఖన్నా హీరోయిన్ గా నటించింది. పైకి ముక్కోణపు ప్రేమకథగా కనిపించినా సర్ప్రైజ్ ఎలిమెంట్స్ చాలా ఉంటాయని టీమ్ చెబుతోంది. మ్యూజికల్ గా తమన్ లోని కొత్త షేడ్ ని ఇందులో చూడొచ్చని అంటున్నారు.



## ఈ సొగసరి పోజులకు ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే

తొలిఅడుగు, సిమ్రాన్ చౌదరి గుర్తుందా.? ఈ నగరానికి ఏమైంది సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ చిన్నది. సిమ్రాన్ తన కెరీర్‌ను మోడల్‌గా ప్రారంభించింది మరియు 12 ఏళ్ల వయసులో కమర్షియల్ యాడ్స్‌లో నటించడం మొదలుపెట్టింది. సిమ్రాన్ చౌదరి 2017లో ఫెమినా మిస్ ఇండియా తెలంగాణ టైటిల్‌ను గెలుచుకుంది, అలాగే టాలీవుడ్ మిస్ హైదరాబాద్, మిస్ టాలెంటెడ్ వంటి ఇతర పోటీలలో కూడా విజయం సాధించింది. సినిమా రంగంలోకి ఆమె 2014లో వచ్చిన తెలుగు చిత్రం "హమ్ తుమ్" ద్వారా అడుగుపెట్టింది. ఆ తర్వాత ఆమె "ఈనగరానికి ఏమైంది" "బొమ్మ భాట్", "చెక్" , "అథర్వ" , " పాగల్ " వంటి సినిమాల్లో నటించింది. సిమ్రాన్ చౌదరి తన అందం, నటనతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. 2024 నవంబర్‌లో హైదరాబాద్‌లో దేశంలోనే తొలి అత్యాధునిక "సొమ్నిఫెరా హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్"ను ప్రారంభించడం ద్వారా కూడా ఆమె వార్తల్లో నిలిచింది.సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే సిమ్రాన్ క్రేజీ ఫొటోలతో అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా సిమ్రాన్ చౌదరి షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ బ్యూటీఫుల్ ఫోటోలను నెటిజన్స్ తెగ షేర్ చేస్తున్నారు. కుర్రాళ్ళు ఈ ఫోటోలకు కొంటె కామెంట్స్ చేస్తున్నారు.




## దేవి హై వోల్టేజ్ బీట్స్‌లో 'అనగనగా కథ'

తొలిఅడుగు, :శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న 'కుబేర' సినిమా విడుదల విషయంలో కాస్త ఆలస్యంగా వస్తున్నప్పటికీ పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేస్తోంది. లీడర్ తరువాత మళ్ళీ అలాంటి ఫీల్ కలిగిస్తోన్న కమ్ముల తప్పకుండా కమర్షియల్ బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తాడని ఓ వర్గం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇక ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సోషల్ థ్రిల్లర్, సమాజంలోని ఆర్థిక అసమానతలు, అధికార ఆకాంక్షల చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. వీరమల్లు.. ఆ విషయంలో నిర్మాత పర్ఫెక్ట్ డిసిషన్! జిమ్ సర్భ్, దలీప్ తాహిల్ కీలక పాత్రల్లో కనిపించనున్న ఈ సినిమాలో తొలిసారి నాగార్జున, ధనుష్ కలిసి నటిస్తుండటంతో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఏషియన్ సునీల్ నారంగ్, పుష్కర్ రామ్మోహన్ రావు నిర్మాణంలో ఈ సినిమా జూన్ 20న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, 'పోయిరా మామా' సాంగ్‌తో అభిమానులను ఆకర్షించింది. ధనుష్ ఒక బిచ్చగాడి పాత్రలో, నాగార్జున ఒక ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా, రష్మిక మిడిల్ క్లాస్ అమ్మాయిగా కనిపించనున్నట్లు టీజర్ హైలెట్ చేసింది. సినిమా సమాజంలో అంతరాలు, ఆర్థిక వ్యవస్థపై ఆలోచింపజేసే కథనంతో రూపొందుతోందని తెలుస్తోంది. ఇప్పుడు ఈ సినిమా నుంచి రెండో సింగిల్ 'అనగనగా కథ' విడుదలై, అందరినీ ఆకట్టుకుంటోంది. దీపికా ఇక్కడ తగ్గిందా? దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన 'అనగనగా కథ' సాంగ్, రాక్ బీట్స్‌తో సమాజ సత్యాలను తెరపైకి తెచ్చింది. హైడ్ కార్తీ, కరీముల్లా ఆలపించిన ఈ పాట, ధని పేద అంతరాలను, అణచివేతను గురించి ఆలోచింపజేసేలా ఉంది. ఆస్కార్ విజేత చంద్రబోస్ రాసిన సాహిత్యం అత్యంత అర్థవంతంగా, సినిమా కథను ప్రతిబింబించేలా ఉంది. ఈ పాట సమాజంలోని ఆర్థిక వ్యత్యాసాలను, అణగారిన వర్గాల బాధలను తీవ్రంగా చూపిస్తూ, ఆలోచనలో ముంచెత్తింది. లిరికల్ వీడియోలో ఉపయోగించిన ఫోటోల్లో నాగార్జున, ధనుష్ కెమిస్ట్రీ స్పష్టంగా కనిపిస్తోంది. ఇంకా పాత్రల వివరాలు స్పష్టంగా తెలియకపోయినా, వీరిద్దరి పాత్రల తీవ్రత అభిమానులను ఆకర్షిస్తోంది. ఈ సాంగ్ సినిమా కథను మరింత లోతుగా పరిచయం చేస్తూ, ఆర్థిక డ్రామాకు సరైన నేపథ్యాన్ని సిద్ధం చేసిందని అభిమానులు అంటున్నారు.

## డేంజర్ బాయ్స్' వస్తున్నారు



తొలిఅడుగు, కన్నడలో అనూహ్య విజయం సాధించిన 'అపాయవీడి హెచ్చరిక' చిత్రం 'డేంజర్ బాయ్స్' పేరు తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. దర్శకనిర్మాత శ్రీరంగం సతీష్ కుమార్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రీ - రిలీజ్ వేడుక హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ 'డేంజర్ బాయ్స్' ఫస్ట్ లుక్ రిలీజ్ చేయగా.. టీజర్ ను దర్శకనిర్మాత డాక్టర్ లయన్ సాయివెంకట్, పాటలను ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యుడు సత్యవర్ధన్ విడుదల చేశారు. ట్రైలర్‌ను తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్ ఆవిష్కరించారు. దండుపాళ్యం, కేజీఎఫ్, కాంతారా చిత్రాల కోవలో.. కన్నడలో అనూహ్య విజ యం సాధించిన ఈ చిత్రం తెలుగులోనూ సంచలనం సృష్టించడం ఖాయమని అతిథులు పేర్కొన్నారు. ఈ ట్రైలర్, సాంగ్స్ చూస్తుంటే.. ఈ చిత్రం మరో 'మంజమల్ బాయ్స్' అవుతుందనిపిస్తోందని వారు తెలిపారు. యశశ్విని క్రియేషన్స్, - గీతా ఫిలిమ్స్ పతాకాలపై శ్రీరంగం సతీష్ కుమార్ సమర్పణలో వి.జి.మంజునాథ్, - పూర్ణిమ ఎమ్.గౌడ్ నిర్మించిన ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహించారు అభిజిత్ తీర్థహళ్లి.